TGTEL/26/A0372

# మన మహతి న్యూస్

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, డాక్టర్. ప్రకాస్ జాదవ్ సంపుటి : 01 సంచిక : 65 శుక్రవారం, ఏప్రిల్ 03, 2026 , పేజీలు - 5 వెల: 4/- manamahatinews.com

ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల కేసులో

## ఏడుగురి అరెస్టు



**ఖమ్మం జిల్లా:** వెలుగుమట్ల భూదాన్ భూముల పేరుతో పేదలను దోచుకున్నారంటూ ఏడుగురిని ఖమ్మం పోలీసులు అరెస్టు చేశారు. భూములు ఇప్పిస్తామంటూ నిరుపేదలను లక్షల్లో మోసం చేశారంటూ బల్లి శ్రీనివాస్, పోలెబోయిన ముత్తయ్య, కొప్పెర వెంకన్న, తాళ్లూరి కృష్ణ, కుంజా కృష్ణయ్య, కల్తీ రామచంద్రయ్య, బాణాల లక్ష్మణాచారిని అరెస్టు చేశారు. నిరుపేదల నుంచి ఆ దళారీలు దోచుకున్న డబ్బును రికవరీ చేస్తున్నామని పోలీసులు తెలిపారు.నగదు వసూళ్లకు పాల్పడిన వారంతా ఆ సొమ్ముతో ఇళ్లు, ఇళ్ల స్థలాలు, వాహనాలు, ఇతర ఆస్తులు కొనుగోలు చేసినట్లు విచారణలో పోలీసులు గుర్తించారు. వాటిని స్వాధీనం చేకునేందుకు చట్టపరమైన చర్యలను అధికారులు చేపట్టారు. భూదాన్ భూములు ఇప్పిస్తామంటూ మట్నత్తం 1,549 మంది నిరుపేదలను దళారీలు మోసగించినట్లుగా పోలీసులు గుర్తించారు. ఆ నగదు రికవరీ చేసి బాధితులకు ఇప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాగా, ఇటీవల వెలుగుమట్ల భూదాన్ భూముల వ్యవహారం తెలంగాణలో సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే.రాత్రికి రాత్రే భారీ వాహనాలతో వందల ఇళ్లను కూలగొట్టారని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు గుప్పుమన్నాయి. ఈ మేరకు అక్కడ పలుమార్లు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అయితే, భూదాన్ భూములను పలువురు ఆక్రమించారని స్థానిక మంత్రులు ఆరోపించారు. నిజమైన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకే చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ మేరకు చెప్పిన విధంగానే పలువురు లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందించారు. అయితే, భూదాన్ భూములను ఇప్పిస్తామని చెప్పి గతంలో పేదల నుంచి నిందితులు లక్షల వసూలు చేసినట్లు తెలుస్తోంది. దీంతో కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

పార్లమెంట్‌లో ఆమోదం పొందిన

# అమరావతి బిల్లు

### ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి చట్టబద్ధత బిల్లు




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 02:** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి చట్టబద్ధత బిల్లుకు పార్లమెంట్ ఆమోదం తెలిపింది. ఈ అమరావతి బిల్లుకు ఉభయ సభలు ఏకగ్రీవ ఆమోదం తెలిపాయి. అనంతరం ఈ బిల్లును కేంద్రం.. రాష్ట్రపతికి పంపనుంది. ఈ బిల్లుపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సంతకం చేసిన తర్వాత గెజిట్ నోటిఫికేషన్ విడుదలకానుంది. దీంతో ఏపీ ఏకైక రాజధానిగా అమరావతి అమల్లోకి రానుంది. ఈ బిల్లు ఆమోదం పొందడంతో.. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాజ్యసభ చైర్మన్ సి.పి.రాధాకృష్ణన్ శుభాకాంక్షలు తెలియజేశారు. పార్లమెంట్ ఉభయ సభల్లో ఈ బిల్లు పాస్ కావడంతో రాజధాని అమరావతిలో సంబరాలు మిన్నంటాయి.రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుకు కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ, టీఎంసీ, ఆప్, బీజేడీ, ఆర్జేడీ, బీఆర్ఎస్, జేడీ(యూ), శివసేన మద్దతు ఇచ్చాయి. రాజ్యసభలో అమరావతి చట్టబద్ధతపై జరిగిన చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. 17 మంది సభ్యులు చర్చలో పాల్గొన్నారు. అయితే రాజ్యసభలో సైతం ఈ బిల్లును వైసీపీ వ్యతిరేకించింది.వైసీపీని వెంటాడుతున్న 11వ నెంబర్.రాజ్యసభలో అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. అలాగే బుధవారం లోక్‌సభలో ఈ బిల్లుపై చర్చ జరిగింది. ఈ చర్చలో 11 పార్టీలు పాల్గొన్నాయి. ఇక ఇటీవల ఏపీ అసెంబ్లీలో 11 గంటల 11 నిమిషాలకు ఈ బిల్లును ప్రభుత్వం పెట్టిన సంగతి తెలిసిందే.కూటమి ఎంపీలకు లోకేశ్ అభినందనలు.అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ రాజ్యసభలో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందడంతో కూటమిలోని పార్టీల ఎంపీలకు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. ఈ బిల్లుకు మద్దతు తెలిపిన పలు పార్టీల నాయకులకు లోకేశ్ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను స్వయంగా కలిసి మంత్రి నారా లోకేశ్‌తోపాటు కూటమి ఎంపీలు ధన్యవాదాలు తెలిపారు.మోకాళ్లపై నిలబడి ధన్యవాదాలు తెలిపిన అమరావతి రైతులరాజధాని అమరావతి బిల్లు ఉభయసభల్లో ఆమోదం పొంద దంతో రాజధాని రైతులు హర్షం వ్యక్తం చేశారు. మోకాళ్ళపై నిలబడి పార్లమెంటులో ఈ బిల్లుకు మద్దతి చ్చిన పార్టీలకు వారు ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు రాజధాని ప్రాంత రైతులు పాలాభిషేకం చేశారు. దాంతో ఆ ప్రాంతంలోని ప్రజల్లో ఆనందం వెల్లివిరిసింది.

ప్రజల కల సాకారమైంది

## ఇది ఆంధ్రుల విజయం



**అమరావతి:** అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంటు ఉభయ సభలు బిల్లును ఆమోదించడం ఒక చారిత్రాత్మక ఘట్టమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆనందం వ్యక్తం చేశారు. ఇది ఐదు కోట్ల ఆంధ్రుల చిరకాల ఆకాంక్ష అని, ఈ విజయంతో ప్రతి తెలుగువాడు గర్వంగా తల ఎత్తుకునే రోజు వచ్చిందని ఆయన పేర్కొన్నారు. అమరావతి ప్రస్థానంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రతి అడుగులోనూ అండగా నిలిచారని, ఈ ఘనత ప్రధానికి మరియు రాష్ట్ర ప్రజలకు దక్కుతుందని ఆయన చెప్పారు.రాజధాని కోసం భూమిలిచ్చిన రైతుల త్యాగాలను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రత్యేకంగా గుర్తు చేసుకున్నారు. కేవలం తమ ప్రాంతం కోసమే కాకుండా, రాబోయే తరాల భవిష్యత్తు కోసం 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాల భూమిని ఇచ్చారని, వారి పట్టుదల వల్లే ఈ విజయం సాధ్యమైందని కొనియాడారు. ఈ గెలుపును రాజధాని రైతులకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. అమరావతికి గెలవడమే తెలుసు కానీ, ఓడిపోవడం తెలియదని చంద్రబాబు ఉద్ఘాటించారు.గత వైకాపా ప్రభుత్వం చేసిన 'మూడు రాజధానుల' ప్రయత్నాలను చంద్రబాబు తీవ్రంగా విమర్శించారు. జగన్ ఆడిన ఆ 'మూడు ముక్కలాట' వల్ల రాష్ట్రం ఎంతో నష్టపోయిందని, అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో కుట్రలు, దాడులు, విధ్వంసకర పరిస్థితులను తట్టుకుని రాజధానిని కాపాడుకున్నామని చెప్పారు. అమరావతి కేవలం ఒక నగరం మాత్రమే కాదని, అది ఆంధ్రుల ఆత్మగౌరవానికి మరియు ఐకమత్యానికి నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు. అమరావతికి ఘనమైన చరిత్ర ఉందని, అందుకే దేశంలోని దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఈ బిల్లుకు మద్దతు తెలిపాయని చంద్రబాబు వివరించారు. అమరావతి నిర్మాణంతో తనకు ఒక ప్రత్యేకమైన అనుబంధం ఉందని, రాష్ట్ర అభివృద్ధికి ఇది ఒక ఇంజిన్‌లా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. "చరిత్ర ఉన్నంత వరకు అమరావతి ఉంటుంది" అని చెబుతూ, భవిష్యత్తులో దీనిని ప్రపంచ స్థాయి ప్రజా రాజధానిగా తీర్చిదిద్దుతామని ప్రజలకు హామీ ఇచ్చారు.

# గ్రామ పంచాయతీల

## అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు




**న్యూ ఢిల్లీ :** కేంద్ర ప్రభుత్వం "సబ్కా సాత్, సబ్కా వికాస్" నినాదంలో ప్రతి గ్రామం సంపూర్ణ అభివృద్ధి చెందేలా కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. విడుదల చేసిన మొత్తం నిధులనులో రూ.371.91 కోట్లను రోడ్ల నిర్మాణం, పారిశుధ్యం, తాగునీటి సరఫరా. మురుగునీటి నిర్వహణ, బహిరంగ మలవిసర్జన రహిత హోదాను కాపాడటం వంటి వాటి కోసం ఉపయోగించనున్నారు. మిగిలిన 247.94 కోట్లను గ్రామ సభల్లో తీసుకున్న నిర్ణయాల మేరకు స్థానిక అవసరాల కోసం ఖర్చు చేయనున్నారు.15వ ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం.. కేంద్రం నిధులు విడుదల చేసిన ఈ నిధులను 10 పనిదినాల లోపు రాష్ట్ర ఆర్థిక శాఖ సంబంధిత గ్రామ పంచాయతీలకు బదిలీ చేయాల్సి ఉంటుంది. ఒకవేళ బదిలీలో ఆలస్యమైతే, రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ రుణాల రేట్ల ప్రకారం వడ్డీతో కలిపి నిధులను విడుదల చేయాల్సి ఉంటుంది. కేంద్రం ఇచ్చే నిధులకు సమానంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా తన వంతు నిధులను జమ చేయాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు కేంద్ర నుంచి రాష్ట్రానికి వచ్చిన నిధులు14వ ఆర్థిక సంఘం కింద కేంద్ర నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి రూ.5,060 కోట్ల నిధులు విడుదలయ్యాయి. ఇక 15వ ఆర్థిక సంఘం కింద కేటాయింపులు 80 శాతం మేర పెరిగి, రూ. 9,050 కోట్లకు చేరుకున్నాయి. మొత్తంగా, 14వ, 15వ ఆర్థిక సంఘాల కాలంలో కేంద్రం నుంచి రాష్ట్రానికి రూ.14,110 కోట్లు కేటాయించబడ్డాయి. ఇందులో భాగంగా, జనవరి 2026 నాటికి ఇప్పటికే రూ.11,111 కోట్లు విడుదల కాగా 2024--25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి, పంచాయతీ ఎన్నికలు నిర్వహించిన అనంతరం, జనవరి 2026 నుండి రూ. 1,032.42 కోట్లు విడుదలయ్యాయి. ప్రస్తుతం, 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మొదటి విడతగా రూ. 619.85 కోట్లు విడుదలయ్యాయి.భవిష్యత్తు ప్రణాళిక 16వ ఆర్థిక సంఘం16వ ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం, 2026--27 నుండి 2030--31 మధ్య కాలంలో తెలంగాణలోని గ్రామ పంచాయతీలకు కేంద్రం నుండి సుమారు రూ. 9,968 కోట్ల నిధులు వచ్చే అవకాశం ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారుగతంలో బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు గ్రామ పంచాయతీలకు నిధులను సక్రమంగా విడుదల చేయలేదని, కేంద్రం ఇచ్చిన నిధులను దారిమళ్లించాయని కిషన్ రెడ్డి గారు విమర్శించారు. తెలంగాణలో రెండేళ్లపాటు పంచాయతీ ఎన్నికలు నిర్వహించకుండా ప్రత్యేక అధికారుల పాలన సాగించడం వల్ల 2023--24, 2024--25 నిధులు నిలిచిపోయాయని, ఎన్నికల తర్వాతే వాటిని విడుదల చేసిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

పెజెష్కియాన్‌కు ఫోన్ చేసిన

### ఫిన్లాండ్ అధ్యక్షుడు

- పశ్చిమాసియా ఉద్రిక్తతలపై చర్చ



**అమెరికా:** టెహ్రాన్‌పై అమెరికా- ఇజ్రాయెల్ సంయు క్తంగా చేపట్టిన యుద్ధం 34వ రోజుకు చేరుకుంది. ఇరుదేశాల పరస్పర దాడుల పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తుతున్నాయి. అయితే ఇరాన్‌తో యుద్ధం ఇంకా ముగియలేదని, దీన్ని అతి త్వరలోనే ముగిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా వ్యాఖ్యానించారు. టెహ్రాన్‌పై అమెరికా దళాలు విజయం సాధించాయని పేర్కొన్న ట్రంప్, ఇరాన్‌ను రాతియుగానికి తీసుకెళ్తామని హెచ్చరించారు. తాజాగా జాతినుద్దేశించి ట్రంప్ ప్రసంగించారు. ఈ ప్రసంగంతో స్టాక్ మార్కెట్లు కుదేలయ్యాయి.

# పార్లమెంట్ సాక్షిగా

### తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచిన కిషన్ రెడ్డి




**హైదరాబాద్ :** తెలంగాణ ఉద్యమంలో రాజీనామా చేయక వెన్నుచూపి పారిపోయిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పార్లమెంట్ సాక్షిగా మరోసారి ద్రోహానికి పాల్పడ్డారనిమాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మండిపడ్డారు. రాజ్యసభలో కిషన్ రెడ్డి పచ్చి అబద్ధాలతో, చరిత్ర వక్రీకరణలతో తన లోపలి వికృతత్వాన్ని బయట పెట్టుకున్నారని ఆరోపించారు.ఏడు మండలాలను ఏపీకి అప్పగించాలనేది విభజన చట్టంలో ఉందని కిషన్ రెడ్డి పేర్కొనడం చారిత్రక అవాస్తవమే కాదు.. తెలంగాణకు చేస్తున్న తీరని ద్రోహమని అన్నారు. విభజన చట్టానికి సవరణ తెచ్చి ఆర్డినెన్స్ ద్వారా ఏడు మండలాలను ఏపీకి కట్టబెట్టింది ముమ్మాటికి బీజేపీ ప్రభుత్వమేనని విమర్శించారు.కాళేశ్వరం పై రేవంత్ చేస్తున్న దుష్ప్రచారాన్ని వల్లెవేస్తూ పార్లమెంట్‌లో విషం కక్కుతారా? నాడు కాళేశ్వరంపై ప్రశంసలు కురిపించి, నేడు రాజకీయ లబ్ధి కోసం అబద్ధాలా? తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తూ.. తెలంగాణ గొంతు కోస్తారా? అంటూ ప్రశ్నించారు. ఈ పాపంలో కిషన్ రెడ్డికి కూడా పాత్ర ఉందని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంట అన్నట్లు చరిత్రను వక్రీకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ సాక్షిగా చరిత్ర వక్రీకరణకు పాల్పడి తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించారని వెల్లడించారు. కాళేశ్వరంపై రేవంత్ రెడ్డి చేస్తున్న పార్లమెంట్‌లో చేయడం కాంగ్రెస్, బిజేపీ చీకటి పొత్తుకు సాక్ష్యమని స్పష్టం చేశారు.

కమీషన్లు దండుకోవాలనే యావలో కాంగ్రెస్


# దండుపాళ్యం ముఠా



**హైదరాబాద్ :** ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు సంస్థలకు వత్తాసు పలకడమేనా ప్రజా పాలనా..? బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. టెస్కోకు విద్యాశాఖ షాక్ అని ఓ ప్రముఖ దినపత్రికలో వచ్చిన కథనాన్ని ఎక్స్‌లో కేటీఆర్ ట్యాగ్ చేస్తూ రేవంత్ సర్కార్ రాష్ట్ర ప్రభుత్వ సంస్థ టెస్కోకు ఆర్డర్లు రద్దు చేసి ప్రైవేట్ కంపెనీలకు ఇచ్చి చేనేత సంఘాల కార్మికుల పొట్ట కొడుతుందని.. ఇది ప్రజా ప్రభుత్వమా.. లేక 'ప్రైవేట్' లిమిటెడ్ కంపెనీయా..? అని మండిపడ్డారు.రూ. 105 కోట్ల విలువ గల స్కూల్ యూనిఫామ్ ఆర్డర్‌ను వెనక్కి తీసుకోవడం వెనుక మతలబు ఏంటి..? అని ప్రశ్నించారు. సంక్షేమ శాఖ నుండి టెస్కోకు దక్కాల్సిన రూ. 200 కోట్ల దుస్తులు, దుప్పట్ల ఆర్డర్ ఇంకా ఇవ్వకపోవడం వెనుక కారణం ఏంటి..? అని అడిగారు.కాంగ్రెస్ దండుపాళ్యం ముఠా కమీషన్లు దండుకోవాలనే యావలో ప్రైవేట్ వ్యక్తులకు ఆర్డర్లు ఇస్తున్నదని ధ్వజమెత్తారు. నేతన్నల ఉసురు పోసుకుంటున్న కర్కశ కాంగ్రెస్ ప్రభుత్వానికి చరమగీతం పాడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు.

చేనేత కార్మికులకు ఆర్డర్లు రద్దు చేయడంపై

## కల్వకుంట్ల కవిత ఆగ్రహం.



**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కార్మికుల పొట్టకొడుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. చేనేత కార్మికులకు ఇచ్చిన విద్యార్థుల యూనిఫాంల ఆర్డర్‌ను ఏకపక్షంగా రద్దు చేయడంపై కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాల్సిన వారికి మేలు చేసేందుకే కార్మికులకు అన్యాయం చేస్తున్నారంటూ తీవ్ర ఆరోపణలు గుప్పించారు.ఏటా సుమారు రూ.105 కోట్ల యూనిఫాంల ఆర్డర్ ఇచ్చేవారని.. ఇప్పుడు దాని రద్దుతో వేలాది మందికి ఉపాధి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేతల ఉపాధి సంక్షోభంలో పడిందని కవిత ధ్వజమెత్తారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని 393 చేనేత సహకార సంఘాలపై తీవ్ర ప్రభావం చూపనుందని.. కార్మికులు వీధిన పడే దుస్థితి వచ్చిందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ శాఖలకు చెందిన దుప్పట్లు, దుస్తులకు సంబంధించి రూ.200 కోట్ల ఆర్డర్లను కూడా తెలంగాణ చేనేతలకు ఇవ్వలేదని ఆరోపణలు గుప్పించారు.టెస్కోకు ఆర్డర్లు ఇవ్వకుండా సంస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేట్ వ్యక్తులకు లాభం చేకూర్చేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని రేవంత్ సర్కార్‌పై విమర్శలు గుప్పించారు కవిత. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేక పోతే కార్మికులతో కలిసి పెద్దఎత్తున ఉద్య మం చేస్తామని హెచ్చరించారు కల్వకుంట్ల కవిత.

## 16వ వార్డులో ఘనంగా వార్డు సభ.పాల్గొన్న వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా** మక్తల్ నియోజకవర్గం.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన పట్టణ ప్రగతి 99 రోజుల ప్రత్యేక ప్రణాళికలో భాగంగా... గురువారం రోజు 16వ వార్డు పరిధిలో వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని ఆధ్వర్యంలో వార్డు సభ నిర్వహించారు. ఇట్టి వార్డ్ సభ స్పెషల్ ఆఫీసర్ విష్ణు కి దరఖాస్తులను అందించడం జరిగింది ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారుల నుంచి ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకంలో భాగంగా వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగుల నుంచి పెన్షన్ల కోసం దరఖాస్తులు, గృహ జ్యోతి పథకంలో భాగంగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ కోసం దరఖాస్తులు, అర్హులైన రేషన్ కార్డు లేని వారి నుంచి అప్లికేషన్లుస్వీకరించారు. దీంతోపాటు మంత్రి వాకిటి శ్రీహరి నేతృత్వంలో వార్డు పరిధిలో అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని తెలిపారుకార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ అల్కూరి రవికుమార్,, కో ఆప్షన్ మెంబర్ వల్లంపల్లి లక్ష్మణ్, మార్కెట్ డైరెక్టర్ శాలం బిన్ ఉమర్, రామ్ నారాయణ, ప్రవీణ్ కుమార్, రంజాన్ , బాసిద్, మహమ్మద్, వల్లిద్దీన్ , రహీం, అంబాదాస్ రావు ,నాసర్ , వల్లంపల్లి మధు, ప్రవీణ్, అమ్రేష్ ,ఆనంపల్లి రమేష్, దామరగిద్ద రాము , కడిచూర్ రాజేష్ కుమార్ , వినయ్ రాజశేఖర్ , గఫర్ , అత్తర్ , పాండు స్థానికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ ఈఎంటి డే వేడుకలు

**- ఈఎంటి ల సేవలు వెలకట్టలేనివి**
**- రవికుమార్ ప్రోగ్రాం మేనేజర్**






**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**గోల్డెన్ అవర్" లోక్షతగాత్రులను కాపాడమే మా సిబ్బంది లక్ష్యం- సునీల్ కుమార్ ఈ ఏం ఈ
అత్యవసర సమయంలో ఈఎంటి అందించే ప్రథమ చికిత్సే, ప్రాణ రక్షణకు కీలకపాత్ర అవుతుంది డి ఎం హెచ్ ఓ.- డాక్టర్ జయ చంద్రమోహన్
నారాయణపేట జిల్లా.రాత్రి పగలు అనే తేడా లేకుండా, ప్రాణం కోసం పోరాడుతున్న ప్రతి క్షణంలో ముందుండి అచంచలమైన అంకితభావంతో, అప్రమత్తతతో ప్రజల ప్రాణాలను కాపాడే మహోన్నత సేవలో నిరంతరం నిమగ్నమై ఉన్న మా 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ఈ ఏం టీ యోధులకు మా హృదయపూర్వక వందనాలు.అత్యవసర పరిస్థితుల్లో క్షణాల విలువను అర్థం చేసుకుని, వేగవంతమైన స్పందనతో ప్రాణాలను రక్షిస్తూ, మానవత్వానికి ప్రతీకలుగా నిలుస్తున్న ఈ ఈ ఏం టీ సిబ్బంది సేవలు అమూల్యమైనవి మాత్రమే కాదు సమాజానికి ఒక గొప్ప భరోసా, ఒక జీవనాధారం.
ఈ సందర్భంగా 108 ఆఫీస్ నారాయణపేట జిల్లా ఆసుపత్రి నందు ఆనందోత్సాహాలతో కేక్ కట్ చేసి, ప్రతి ఒక్క ఈ ఏం టీ కు పేరుపేరునా ఈ ఏం టీ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి అపారమైన సేవా త్యాగానికి మా ఘనమైన అభినందనలు తెలియజేస్తున్న ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ రవి మరియు డిస్టిక్ కోఆర్డినేటర్ సునీల్ కుమార్ మరియు108 అంబులెన్స్ సిబ్బంది పాల్గొన్నారు .
కాల్ వస్తే క్షణాల్లో స్పందన...
ప్రాణ రక్షణే మా లక్ష్యం!
సైరన్ శబ్దం వినిపిస్తే...
ఆశ మీ వద్దకు చేరుతుంది!
మేము కేవలం ఉద్యోగులు కాదు...
ప్రాణాలను కాపాడే యోధులు!
ప్రతి క్షణం అమూల్యం...
ప్రతి ప్రాణం మా బాధ్యత!వేగం మా ఆయుధ
సేవ మా ధర్మం!
ప్రమాదంలో మీరు ఒంటరిగా లేరు...
108 మీతో ఉంది!
మా పని ఒక జాబ్ కాదు
ఇది ఒక ప్రాణ రక్షణ మిషన్!
సేవలో ముందుంటాం...
ప్రాణ రక్షణలో ఎప్పుడూ వెనుకడుగు లేదు!
మీరు ఊపిరి పీల్చే ప్రతి క్షణం వెనుక
ఒక ఈ ఏం టీ కృషి ఉంది!

## హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులకు అరటిపండ్ల పంపిణీ

**- కీసర గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యులు తుడుం శ్రీనివాస్**




**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర ఏప్రిల్ 02**
హనుమాన్ జయంతి సందర్భంగా కీసర మండలంలో భక్తి, సేవా కార్యక్రమాలు భక్తి పరవశంలో కొనసాగాయి. కీసర హనుమాన్ ఆలయంలో భక్తుల రద్దీ నెలకొనగా, సామాజిక సేవా కార్యకర్త, గ్రామ పంచాయతీ మాజీ వార్డ్ సభ్యుడు తుడుం శ్రీనివాస్ భక్తులకు అరటిపండ్లు పంపిణీ చేసి సేవా భావాన్ని చాటుకున్నారు.ఆలయానికి విచ్చేసిన భక్తులు దర్శనాలు చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొనగా, నిర్వాహకులు భక్తులకు ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా భక్తులకు సేవ చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు తుడుం శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ప్రెసిడెంట్ గోరంటి ప్రవీణ్, యువ నాయకులు నాయకపు శ్రీకాంత్ ముదిరాజ్, మొరుగు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోండి: పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు కాపాటి పృథ్వి






**మన మహతి న్యూస్ కొత్తగూడెం**
కొత్తగూడెం పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. 2026--27 విద్యా సంవత్సరానికి ముందుగానే అడ్మిషన్లు చేపడుతున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పోస్ట్ ఆఫీస్, బస్టాండ్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన విద్యాసంస్థల హోర్డింగులపై ఫ్లెక్సీలు చింపి, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడాలని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు కాపాటి పృథ్వి మాట్లాడుతూ---విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తూ, సీటు రిజర్వేషన్ పేరుతో తల్లిదండ్రుల నుంచి అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అడ్మిషన్ ఫీజులు, డొనేషన్ల పేరుతో పేద కుటుంబాలను మోసగిస్తున్నారని తెలిపారు.ప్రైమరీ విద్యకే ?20,000 నుండి ?8 లక్షల వరకు ఫీజులు వసూలు చేస్తున్నారని, రాష్ట్రంలో వేల సంఖ్యలో ప్రైవేట్ పాఠశాలలు ప్రతి సంవత్సరం 20--25% వరకు ఫీజులు పెంచుతున్నాయని చెప్పారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదివే పిల్లలపై ప్రభుత్వ పాఠశాలలతో పోలిస్తే కుటుంబాలపై 9 రెట్లు అధిక వ్యయం పడుతోందని పేర్కొన్నారు.ఇలా పెరుగుతున్న ఖర్చులతో పేద, మధ్యతరగతి కుటుంబాలు అప్పులపాలవుతున్నాయని, ఫీజులు చెల్లించలేక ఒత్తిడులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణలో ఆర్‌టిఇ చట్టంలోని సెక్షన్ 12(1)(సి) అమలు సరిగా జరగడం లేదని, వేలాది సీట్లు పేద విద్యార్థులకు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం తగిన నిధులు విడుదల చేయకపోవడం వల్ల చట్టం అమలు అవ్వడం లేదని విమర్శించారు.ముందస్తు అడ్మిషన్లు, అధిక ఫీజు వసూళ్లు చేసిన విద్యాసంస్థలపై ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేసి, వసూలు చేసిన ఫీజులను తిరిగి చెల్లింపజేయాలని డిమాండ్ చేశారు. పది, ఇంటర్మీడియట్ ఫలితాలు వెలువడే వరకు ఎలాంటి అడ్మిషన్లు, ఫీజు వసూళ్లు జరగకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు బుర్ర వీరభద్రం, జిల్లా కార్యదర్శి మునిగల శివ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో లక్ష్మీదేవిపల్లిలో గ్రామసభ







**మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈరోజు లక్ష్మీదేవిపల్లి మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ తాటి అనిత అధ్యక్షతన గ్రామసభ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, చేయూత పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, గృహజ్యోతి, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు వడ్డీ లేని రుణాలు, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ పథకాలపై వివరాలు ప్రజలకు తెలియజేశారు.గ్రామస్థాయిలో పనిచేస్తున్న అన్ని శాఖల అధికారులు హాజరై తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అర్హులై ఇప్పటివరకు లబ్ధి పొందని వారు సంబంధిత పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని గ్రామసభలో సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మల్కాపూర్‌లో ప్రజా పాలన కార్యక్రమం రైతులకు పంట వైవిధ్యంపై అవగాహన






**సంగారెడ్డి, ఏప్రిల్ 02,మన మహతి న్యూస్ :**
సంగారెడ్డి నియోజకవర్గంలోని మల్కాపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమం గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషించింది. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలతో ప్రత్యక్షంగా సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రజల అభిప్రాయాలు దేశ అభివృద్ధికి ముఖ్యమని పేర్కొన్నారు. వ్యవసాయ రంగంలో మార్పులు అత్యవసరమని, రైతులకు పంట వైవిధ్యంపై స్పష్టమైన మార్గదర్శకాలు అందిస్తున్నామని తెలిపారు.మల్కాపూర్ గ్రామంలోని చెరువు సంగారెడ్డి నియోజకవర్గానికి కీలక వనరుగా ఉందని అధికారులు పేర్కొన్నారు. చెరువును సంరక్షించడం గ్రామాభివృద్ధికి ఎంతో అవసరమని సూచించారు.గ్రామ సర్పంచ్ మామిడిపల్లి అనిల్ మాట్లాడుతూ, గ్రామంలో మొత్తం 1,506 రేషన్ కార్డులు ఉన్నట్లు తెలిపారు.అధికారుల వివరాల ప్రకారం, దేశంలో వరి పంటకు అధిక ప్రాధాన్యం ఉండటంతో ఎక్కువ మంది రైతులు అదే పంటపై ఆధారపడుతున్నారని చెప్పారు. ఒకే పంటపై ఆధారపడటం దీర్ఘకాలంలో ప్రమాదకరమని హెచ్చరించారు.ఫిషరీస్ శాఖ అధికారి మౌనిక మాట్లాడుతూ, గ్రామంలోని పెద్ద చెరువు ప్రజలకు వరంగా మారిందన్నారు. చేపల ఉత్పత్తి సమృద్ధిగా ఉండటంతో గ్రామంలో చేపల కొరత లేదని, దానిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఒక కిలో బియ్యం ఉత్పత్తికి సుమారు 1500 లీటర్ల నీరు అవసరమవుతుందని అధికారులు తెలిపారు. వరి సాగు అధికమైతే భూగర్భ జలాలు తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.దేశవ్యాప్తంగా నూనె గింజలు, పప్పుధాన్యాలు, కూరగాయల వినియోగం పెరుగుతున్నప్పటికీ ఉత్పత్తి తక్కువగా ఉండటంతో విదేశాలపై ఆధారపడాల్సి వస్తోందని తెలిపారు. ఇది దేశ ఆర్థిక వ్యవస్థపై అదనపు భారం మోపుతోందని వివరించారు.ఈ నేపథ్యంలో ప్రభుత్వం పంట వైవిధ్యాన్ని ప్రోత్సహిస్తూ నూనె గింజలు, పప్పుధాన్యాలు, కూరగాయల సాగుకు సబ్సిడీలు అందిస్తున్నట్లు వెల్లడించారు. రైతులు ఈ అవకాశాలను వినియోగించుకుంటే ఆదాయం పెరగడమే కాకుండా నీటి వనరుల సంరక్షణకు దోహదపడుతుందని సూచించారు.వ్యవసాయ రంగం బలోపేతం అయితే దేశ ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని అధికారులు పేర్కొన్నారు. రైతులు పంట వైవిధ్యాన్ని స్వీకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, వ్యవసాయ, ఫిషరీస్, లేబర్, ఫుడ్ శాఖ అధికారులు, కొండాపూర్ మండల అధికారులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు హాజరయ్యారు.

# నాగారంలో అంగరంగ వైభవంగా హనుమాన్ శోభాయాత్ర

**- రాంపల్లి నుండి నాగారం వరకు భారీ ర్యాలీ**
**- ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్ యాదవ్**
**- కాంగ్రెస్ నాయకుడు కౌకుట్ల జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో భక్తి పారవశ్యం**



**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం, ఏప్రిల్ 02 ప్రతినిధి :**హనుమాన్ విజయోత్సవాన్ని పురస్కరించుకుని నాగారం డివిజన్ పరిధిలో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా ముగిసింది. కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కౌకుట్ల జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ భారీ శోభాయాత్ర ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.రాంపల్లి నుండి నాగారం వరకు భక్తజన సందోహంరాంపల్లి గ్రామం నుండి ప్రారంభమైన ఈ శోభాయాత్ర నాగారం వరకు కిలోమీటర్ల మేర ఉత్సాహంగా సాగింది. వందలాది మంది భక్తులు, యువకులు కాషాయ జెండాలతో ర్యాలీలో పాల్గొని 'జై శ్రీరామ్', 'జై హనుమాన్' నినాదాలతో పరిసర ప్రాంతాలను మార్మోగించారు. డప్పు వాయిద్యాలు, కోలాటాల నడుమ సాగిన ఈ అతి భారీ ర్యాలీ స్థానికులను విశేషంగా ఆకట్టుకుంది.పాల్గొన్న ప్రముఖులుఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఇంచార్జ్ తోటకూర వజ్రేశ్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, నాగారం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ი ఆధ్యాత్మికతతో పాటు సేవా దృక్పథం: శోభాయాత్ర పొడవునా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కౌకుట్ల జీవన్ రెడ్డి బృందం పటిష్టమైన ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా వజ్రేశ్ యాదవ్ మాట్లాడుతూ.. సమాజంలో శాంతి, సౌభాతృత్వం వర్ధిల్లాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని శోభాయాత్రను విజయవంతం చేశారు.

# టీఎన్జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్షుడిగా మారం జగదీష్ ఎన్నిక

**- ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.ఎం. హుసేని ముజీబ్**
**- నాంపల్లి టీఎన్జీవో భవన్‌లో ఘనంగా బాధ్యతల స్వీకరణ**
**- నూతన కార్యవర్గాన్ని సన్మానించిన మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నేతలు**



**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఏప్రిల్ 02 ప్రతినిధి :**
తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ (టీ ఎన్ జి ఓ ఎస్) కేంద్ర సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. నాంపల్లిలోని టీఎన్జీవో భవన్‌లో అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ ఎన్నికల ప్రక్రియలో శ్రీ మారం జగదీష్ కేంద్ర సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎస్.ఎం. హుసేని ముజీబ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా, వారి సమస్యల పరిష్కారం కోసం నూతన కమిటీ నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.
నూతన కార్యవర్గ కూర్పు:
కేంద్ర సంఘం ఇతర కీలక బాధ్యతలకు పలువురు నేతలు ఎన్నికయ్యారు:
అసోసియేట్ అధ్యక్షులు: కస్తూరి వెంకట్, సత్యనారాయణ గౌడ్.
కోశాధికారి: శ్రీమతి ఉమాదేవి.
ఉపాధ్యక్షులు: సిహెచ్ నరసింహ చారి, సిహెచ్ నరసింహారెడ్డి, డి. రాము, ఈ. కొండల్ రెడ్డి.
మహిళా ఉపాధ్యక్షురాలు: శ్రీమతి నిర్మల రాజకుమారి రాథోడ్.
కార్యదర్శులు: ఏ. తిరుమలరెడ్డి నజీర్ అహ్మద్, రాగి శ్రీనివాస్, పి. శ్రీనివాస్, శ్రీమతి శైలజ (మహిళా కార్యదర్శి).
నిర్వాహక కార్యదర్శి: జైపాల్ విజయ్ కుమార్.
ప్రచార కార్యదర్శి: సర్దార్ హరివిందర్ సింగ్.
కార్యవర్గ సభ్యులు: శ్రీమతి జి. అనురాధ, శ్రీమతి గీతారాణి, కే. సుభాష్ చంద్ర.ఘనంగా సన్మానించిన మేడ్చల్ జిల్లా నేతలుటీఎన్జీవోస్ కేంద్ర సంఘం నూతన కార్యవర్గానికి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా విభాగం ఘన స్వాగతం పలికింది. జిల్లా అధ్యక్షుడు మరియు జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ బి. రవి ప్రకాష్, అసోసియేట్ అధ్యక్షుడు శ్యామ్యూల్ పాల్, జిల్లా కార్యదర్శి భారత కుమార్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ యూనిట్ అధ్యక్షుడు శ్రీనివాస్, కుత్బుల్లాపూర్ యూనిట్ అధ్యక్షురాలు ఎస్.డి. నజీమా, కార్యదర్శి సత్య జ్యోతి, ఘట్‌కేసర్ యూనిట్ అధ్యక్షుడు టి. రవీందర్, కలెక్టర్ యూనిట్ అధ్యక్షుడు కార్తిక్, పశుసంవర్ధక శాఖ ఫోరం జిల్లా అధ్యక్షుడు రవి ప్రకాష్, పంచాయతీరాజ్ శాఖ ప్రతినిధి రాజశేఖర్, టెస్సా ఫోరం జిల్లా అధ్యక్షుడు వినోద్, కార్యదర్శి రవి ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగుల సంక్షేమం కోసం నూతన కమిటీ క్రియాశీలక పాత్ర పోషించాలని జిల్లా నేతలు ఈ సందర్భంగా ఆకాంక్షించారు..

# కొప్పురాయి గ్రామంలో ప్రజాపాలన సమావేశం




**మన మహతి న్యూస్ టేకులపల్లి**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం కొప్పురాయి గ్రామ పంచాయతీలో ఈ రోజు నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్‌గా ఎంపీపీఎస్ లక్ష్మీపురం ప్రధానోపాధ్యాయులు వి. హాథీరామ్ నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజల సమస్యల పరిష్కారం వంటి అంశాలపై ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బోడ్ ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ కల్యాణ్, సెక్రటరీ సంజీవరావు, ఏఈఓ రమేష్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి శోభాయాత్రకు జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు.

**- సదాశివపేట హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకున్న జిల్లా ఎస్పీ.**
**- హనుమాన్ శోభాయాత్ర మార్గాలలో బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన.**





**సంగారెడ్డి,ఏప్రిల్ 02,మన మహతి న్యూస్ : ఏప్రిల్-02**
హనుమాన్ జయంతిని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సదాశివపేటలోని హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం సదాశివపేట పట్టణంలో నిర్వహించే హనుమాన్ జయంతి శోభాయాత్ర మార్గాలలో ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ప్రశాంత వాతావరణంలో శోభాయాత్ర నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రధాన పట్టణాలలో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు ఎస్పీ తెలిపారు. శోభాయాత్ర నిర్వాహకులు ప్రజలు ఇబ్బందిపడే విధంగా అధిక శబ్దాలతో డీజేలను వినియోగించకూడదని సూచించారు. ఇతర మతస్తుల మనోభావాలను దెబ్బతినే విధంగా వివాదాస్పద పాటలు, నినాదాలు, ప్రసంగాలు ఉండకూడదని తెలిపారు. ర్యాలీలో పాల్గొనే ప్రతిఒక్కరూ శాంతియుతంగా, సహనంతో ప్రవర్తించాలని సూచించారు.సామాజిక మాధ్యమాలలో వచ్చే రూమర్లు, అనవసర పోస్టులను నమ్మరాదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా రూమర్లు ప్రచారం చేస్తే అట్టి వ్యక్తులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.ఈ విజిటింగ్ లో ఎస్పీ వెంబడి సదాశివపేట ఇన్స్పెక్టర్ డి. వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

# డిజిటల్ అరెస్ట్ అంటూ మోసాలకు గురికాకండి: డీఎస్పీ వేణుగోపాల్ రెడ్డి హెచ్చరిక.

**సంగారెడ్డి, ఏప్రిల్ 2, మన మహతి న్యూస్:**
డిజిటల్ అరెస్ట్ అనే పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని, అసలు "డిజిటల్ అరెస్ట్" అనే వ్యవస్థ లేదని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ఎన్. వేణుగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. సంగారెడ్డి తహసీల్దార్ (ఎంఆర్ఓ) కార్యాలయంలో సీనియర్ సిటిజన్స్ మరియు రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ సభ్యులకు సైబర్ మోసాలపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎలాంటి పోలీసు అధికారి నేరుగా వీడియో కాల్స్ చేసి విచారణ చేయరని, వీడియో కాల్స్ ద్వారా తమను పోలీసులమని చెప్పేవారిని నమ్మవద్దని సూచించారు. సైబర్ నేరాల నుండి రక్షణ పొందాలంటే అవగాహన అత్యంత కీలకమని తెలిపారు.మల్టీ లెవెల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్ వంటి ఆన్లైన్ మోసాల్లో ముందుగా లాభాల ఆశ చూపించి, తరువాత మోసం చేస్తున్నారని చెప్పారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని చెప్పే ప్రకటనలను నమ్మరాదని హెచ్చరించారు.తెలియని ఫోన్ నెంబర్ల నుండి వీడియో కాల్స్ చేసి, "మీరు క్రైమ్‌లో ఉన్నారు", "మీ అకౌంట్ బ్లాక్ అవుతుంది" అంటూ బెదిరించి ఖాతాలు, పాస్వర్డ్లు తీసుకుని మోసాలకు






పాల్పడుతున్నారని తెలిపారు.ఆర్టిఏ ఈ-చలాన్ స్కామ్‌లపై కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాహనంపై చలాన్ ఉందని చెప్పిఫైల్ పంపిస్తారని, దాన్ని ఓపెన్ చేస్తే ఫోన్‌లోని వ్యక్తిగత సమాచారం నేరగాళ్ల చేతికి వెళ్లిపోతుందని వివరించారు.ఫేక్ ప్రొఫైల్‌లు సృష్టించి పోలీసు లేదా కస్టమ్స్ అధికారులమని చెప్పి మోసం చేసే ఘటనలు పెరుగుతున్నాయని, అలాంటి కాల్స్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని తెలిపారు. అనుమానాస్పద కాల్స్ వచ్చినప్పుడు వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఆన్లైన్ షాపింగ్ సమయంలో కస్టమర్ కేర్ నంబర్ల కోసం సెర్చ్ చేస్తే నకిలీ నంబర్ల ద్వారా మోసగాళ్లు సంప్రదించే ప్రమాదం ఉందని, జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వాడకంతో సైబర్ మోసాలు మరింత పెరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.ఎవరైనా సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయడం లేదా సైబర్ క్రైమ్ పోర్టల్ లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, అధికారులు ఆనంద్ కుమార్, చంద్ర ప్రభాకర్, విజయరావు తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్ 12వ వార్డులో 'ప్రజాపాలన' సభ



**మన మహతి న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.** మక్తల్ పట్టణంలోని 12వ వార్డులో గురువారం 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' వార్డు సభ నిర్వహించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ రహీం పటేల్, కోఆప్షన్ సభ్యురాలు ఆసియా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డు అభివృద్ధి, డ్రైనేజీ, తాగునీటి సమస్యలపై చర్చించి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ మహేశ్వరి, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి హిందూ యువకుడు ఒక హనుమంతుడిలా మారాలి-అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త

**పలు హనుమాన్ ఆలయాలు దర్శించుకున్న అర్బన్ ఎమ్మెల్యే**

**మన మహతి న్యూస్ నిజామాబాద్ మండల ప్రతినిధి ఏప్రిల్ 4:-**ప్రతి హిందు యువకుడు ఒక హనుమంతుడిగా మారాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా తెలిపారు, గురువారం రోజు హనుమాన్ జయంతి ఉత్సవం సందర్భంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పలు హనుమాన్ ఆలయాలను దర్శించుకున్నారు, మొదటగా అర్బన్ ఎమ్మెల్యే గురువారం ఉదయం సారంగాపూర్ మరియు నీరు గుండ హనుమాన్ ఆలయాలను దర్శించుకున్నారు, ఈ సందర్భంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ అతి పవిత్రమైన ఈ యొక్క హనుమాన్ జన్మదిన రోజున హిందువులందరూ ఏకతాటిపైకి వచ్చి తమ ఐక్యతను చాటాలని అలాగే ప్రతి హిందూ ఈరోజు యువకులు ఒక దృఢమైన సంకల్పము చేయాలని అదేమిటంటే తాము అందరూ సమాజ సేవలో ముందు ఉండాలని మరియు నిత్యము ధర్మ మార్గంలో నడవాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ హిందూ యువకులకు ఈ




సందర్భంగా పిలుపునిచ్చారు, ఇంకా ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ హనుమాన్ జయంతి అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదని ఇది మనలోని శక్తిని మేలుకొలిపే రోజు అని అన్నారు, ఈరోజు శ్రీరాముడు సేవలో హనుమంతుడు చూపిన అంకిత భావం నిజాయితీ మరియు ధైర్యం ప్రతి ఒక్కరికి మార్గదర్శకమని అర్బన్ ఎమ్మెల్యే పేర్కొన్నారు, అదేవిధంగా హనుమాన్ జయంతోత్సవం అనేది హిందూ బంధువులందరికీ ఒక స్ఫూర్తిని ఇస్తుందని ఇందుకు భక్తి బలము నిబద్ధతకు ప్రతిరూపమైన ఆంజనేయ స్వామి యొక్క గొప్ప విలువలు ప్రతి హిందూ బంధువులందరికీ ఒక స్ఫూర్తి ఇస్తాయని అర్బన్ ఎమ్మెల్యే ఈ సందర్భంగా పేర్కొన్నారు. కాగా నిజామాబాద్ లో హనుమాన్ జన్మ ఉత్సవం సందర్భంగా నిర్వహించే హనుమాన్ శోభాయాత్ర తెలంగాణ లోనే అతిపెద్ద శోభాయాత్రగా నిలుస్తుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ భక్తులనుదేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నిజామాబాద్ స్థానిక బిజెపి నాయకులు ఇల్లెందుల ప్రభాకర్, పుట్టా వీరేందర్, మాయ వార్ కృష్ణ, పవన్ ముందడా ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన గొల్లపోగు నాగమణికి - ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 5 'లక్షల మంజూరు చేయించిన

**- శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు!**

**మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,ఏప్రిల్.3**
ఆంజనేయపురం గ్రామానికి చెందిన బొల్లెపోగు నాగమణి ఇటీవల జరిగిన దురదృష్టకర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఒక చేయి కోల్పోయిన విషయం మనందరినీ కలచివేసింది. కుటుంబానికి ఆధారమైన ఆమె ఈ ఘటనతో ఆర్థికంగా,మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సందర్భంలో,ఆపరేషన్ మరియు చికిత్స కోసం అవసరమైన భారీ ఖర్చులను భరించలేక ఇబ్బంది పడుతున్నారుఈ పరిస్థితిలో బాధితురాలు కుటుంబ సభ్యులు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ని సంప్రదించగా,ఆమె పరిస్థితిని సానుభూతితో పరిగణించిన శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు స్పందించి బాధితురాలికి తక్షణ సహాయం అందించాలనే ఉద్దేశంతో స్వయంగా సీఎంఓలోని ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లి అధికారులతో మాట్లాడి ఆమె ఆపరేషన్




మరియు చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 5,00,000/- (ఐదు లక్షల రూపాయలు) ఎల్ఓసి ఆర్థిక సహాయం మంజూరు చేయించిన శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావుఈ సందర్భంగా స్థానిక గ్రామ ప్రజలు శాసనసభ్యులు కొలికపూడి సేవా భావాన్ని కొనియాడుతూ,ఇలాంటి కష్టకాలంలో ఆదుకున్నందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఆపరేషన్ నిమిత్తం 5,00,000/ (ఎల్ ఓ సి ) మంజూరు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి మరియు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కుటుంబ సభ్యులు.

# టీచర్స్ కాలనీలో 'మారుతీ' జయజయధ్వానాలు.. శోభాయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**- భక్తిశ్రద్ధలతో సాగిన ఆంజనేయ స్వామి ఉత్సవాలు**
**- కాషాయమయమైన నాగారం 5వ డివిజన్**
**- భారీగా తరలివచ్చిన కాలనీ ప్రజలు, యువత**

**మన మహతి న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ సర్కిల్ నాగారం, ఏప్రిల్ 02 ప్రతినిధి :**
హనుమాన్ జయంతి పర్వదినాన్ని పురస్కరించుకొని నాగారం మున్సిపాలిటీ 5వ డివిజన్ పరిధిలోని టీచర్స్ కాలనీ ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లింది. కాలనీ భక్త బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర అత్యంత వైభవంగా, కనులపండువగా సాగింది. ఈ వేడుకల్లో మేడ్చల్ శాసనసభ్యులు, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తి పారవశ్యంలో టీచర్స్ కాలనీటీచర్స్ కాలనీలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ శోభాయాత్రలో భక్తులు నీరాజనాలు పలికారు. యువత కాషాయ జెండాలు చేబూని చేసిన జయజయధ్వానాలతో కాలనీ అంతటా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఎమ్మెల్యే మల్లారెడ్డి స్వయంగా భక్తులతో కలిసి ర్యాలీలో నడుస్తూ వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హనుమంతుని ఆశీస్సులతో






నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.
ప్రముఖుల సందడిఈ ఆధ్యాత్మిక సంబరంలో నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డితో పాటు పలువురు మాజీ కౌన్సిలర్లు, మాజీ వార్డు సభ్యులు మరియు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.
ෆ పకడ్బందీ ఏర్పాట్లు:ෆ శోభాయాత్ర మార్గమంతటా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా స్థానిక నాయకులు, నిర్వాహక కమిటీ సభ్యులు పటిష్టమైన ఏర్పాట్లు చేశారు. మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.భక్తి పారవశ్యంతో, కోలాహలంగా సాగిన ఈ శోభాయాత్ర టీచర్స్ కాలనీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి భక్తులలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపింది.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో స్వచ్ఛ రథాన్ని ప్రారంభించిన - శాసనసభ్యులు కొలుకుపాడి శ్రీనివాసరావు

మన మహతి ప్రతినిధి:భ్రమరాంబ తిరువూరు న్యూస్,ఏప్రిల్.3




స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా తిరువూరు మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో స్వచ్ఛ రథాన్ని శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పరిశుభ్రమైన పరిసరాలు ప్రతి ఒక్కరి బాధ్యత అని,గ్రామాలు మరియు పట్టణాలు స్వచ్ఛంగా ఉంటే ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు.స్వచ్ఛ రథం ద్వారా గ్రామాల వారీగా పర్యటిస్తూ ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించడం,చెత్త వర్గీకరణ,ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రచారం నిర్వహించన శాసనసభ్యులు తెలిపారు.ముఖ్యంగా యువత,మహిళా సంఘాలు,విద్యార్థులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని శాసనసభ్యులు పిలుపునిచ్చారు.అలాగే ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యాన్ని సాధించడానికి ప్రతి గ్రామం ఆదర్శ గ్రామంగా నిలవాలని,ప్రతి ఇంటి వద్ద చెత్తను వేరు చేసి ఇవ్వడం అలవాటు చేసుకోవాలని,ప్రజల భాగస్వామ్యంతోనే.ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని శాసనసభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీఓ,సిబ్బంది,స్థానిక నాయకులు మరియు పాల్గొన్నారు.

## రామవరంలో 19వ విభాగంలో గ్రామసభ విజయవంతం

**- ప్రజా సమస్యలపై వినతిపత్రం అందజేత**



మన మహతి న్యూస్ కొత్తగూడెం

కొత్తగూడెం కార్పొరేషన్ రామవరం 19వ విభాగంలో గ్రామసభ విజయవంతంగా నిర్వహించారు. ఈ సమావేశంలో నెహ్రూ బస్తీ, వనందాస్ గడ్డ, నేతాజీ బస్తీ, చిట్టిరామారం తండా ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను యువజన సమాఖ్య నాయకులు కార్పొరేటర్ స్వప్న నాయక్‌కు వివరించారు.ఈ సందర్భంగా అఖిల భారత యువజన సమైఖ్య ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను తెలియజేస్తూ, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. తాగునీటి కొరత, రహదారుల దుస్థితి, కాలువల సమస్యలు, విద్యుత్ అంతరాయం వంటి అంశాలను పరిష్కరించాల్సిన అవసరం ఉందని కోరారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత యువజన సమైఖ్య జిల్లా కార్యదర్శి ఎస్కె ఫహీమ్ దాదా, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె ఖయ్యూం, సిపిఐ సీనియర్ నాయకుడు దబ్బేటి గురుమూర్తి, జిల్లా మండలి సభ్యులు రసూల్ పాషా, మజ్జిగ రణధీర్, సిపిఐ పట్టణ నాయకులు జలీల్, చందర్, యువజన సమాఖ్య పట్టణ నాయకులు అజీమ్, శివ, విజయ్ కాంత్, జాకీర్, అనీస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**ఆసిఫాబాద్‌రూరల్, ఏప్రిల్ 2 :** హనుమాన్ జయంతి వేడుకలు గురువారం జిల్లా కేంద్రంతో పాటు మండలంలోని అయా ఆలయాల్లో ఘనంగా జరిగాయి. పట్టణంలోని పెద్దవాగు నది తీరాన గల కేస్లాపూర్ హన్‌మాన్ అలయంలో వేద పండితులు శీరిష్‌శర్మ, సంతోష్‌శర్మ ఆధ్వర్యంలో హోమం నిర్వహించడంతో పాటు ప్రత్యేక పూజలు చేపట్టారు. స్వామివారిని జిల్లా కలెక్టర్ కె హరిత, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ మంగ, డీసీసీ అధ్యక్షురాలు సుగుణ, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్యాంనాయక్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అరిగెల నాగేశ్వర్‌రావులతో పాటు ఆయా పార్టీల నాయకులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు తారీక్ అధ్వర్యంలో భక్తులకు తాగునీటిని పంపిణీ చేసి మతసామరస్యనికి ప్రతీకగా నిలిచారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సీఐ బాలజీ వరప్రసాద్ అధ్వర్యంలో పోలీసులతో బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకురాలు సరస్వతి, రాజంపేట సర్పంచ్ బుర్స పోచయ్య, ఉప సర్పంచ్ లక్ష్మి, అలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, వెంకన్న, వివేక్, మధు, లక్ష్మణమూర్తి, రమేష్, ఎకిరాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. బెజ్జూరు మండలంలో వివిధ గ్రామాల్లో గురువారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో హింధూ జాగరణ మంచ్ ఆధ్వ్యంలో రంగనాయక ఆలయ ప్రాంగణం నుంచి మండల కేంద్రంలోని ప్రధాన వీధుల్లో కాషాయ, హనుమాన్ జెండాలతో శోభాయాత్ర నిర్వహవించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎల్కపల్లి ఆంజనేయ ఆలయంలో జెండావిష్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.: మండల వ్యాప్తంగా భక్తులు హనుమాన్ జయంతిని ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. శివకేశవ ఆలయం నుంచి ప్రధాన వీధుల గుండా హనుమాన్ భక్తులు శోభాయాత్ర నిర్వహించారు.. ఆటో డ్రైవర్ల ఆధ్వర్యంలో అంబలి పంపిణీ చేశారు. శివాలయం నుంచి పాత దహెగాం హనుమాన్ ఆలయం వరకు శోభాయాత్ర కొనసాగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

మండలంలోని ఎల్కపల్లి గ్రామంలో హనుమాన్ జయంతి వేడుకలను గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హనుమాన్ విగ్రహం వద్ద ఎమ్మెల్సీ దండె విఠల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి చిత్ర పటంతో గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. మాజీ జడ్పీటీసీ సరిత రాజన్న ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలో హనుమాన్ జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హనుమాన్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి చిత్రపటంతో శోభాయాత్ర నిర్వహించారు.

## ఆర్టిసన్ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా చేయాలి: తెలంగాణ యునైటెడ్ విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బొల్లి వెంకటరాజు

**- విద్యుత్ ఎస్ ఈ కార్యాలయం వద్ద వంట వార్పుతో నిరసన కార్యక్రమం చేపట్టిన విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు**

మన మహతి న్యూస్ లక్ష్మీదేవి పల్లి



భద్రాద్రి కొత్తగూడెం వలయ కార్యాలయం ముందు తెలంగాణ విద్యుత్తు ఆర్టిజన్ ఉద్యోగుల సంయుక్త చర్య సమితి ఆధ్వర్యంలో ఈరోజు ధర్నా, వంటా వార్పు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థలో 20000 మంది ఆర్టిసన్ కార్మికులను గత ప్రభుత్వం శాశ్వత ఉద్యోగులుగా చేయకుండా గ్రేడ్ 1, గ్రేడ్ 2, గ్రేడ్ 3, గ్రేడ్ 4గా విభజించి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్మికులకు నియమాలు వర్తింపజేయడం జరిగింది. విద్యుత్ సంస్థలో అనుమతి కార్మికులకు ఏపీఎస్ఈబీ నియమాలు వర్తింపజేస్తూ, ఆర్టిజన్లకు వేరుగా సేవా నియమాలు ఉండటం వలన ఈ కార్మికులకు తీరని అన్యాయం జరిగిందని తెలిపారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికులందరినీ శాశ్వత ఉద్యోగులుగా చేస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాలైనా ఇప్పటివరకు అమలు చేయలేదని అన్నారు. ఆర్టిసన్ కార్మికులందరినీ వారి విద్యార్హతల ప్రకారం డిప్లమా చేసిన వారికి ఉప ఇంజనీరు, డిగ్రీ చేసిన వారికి జూనియర్ సహాయకుడు, ఐటీఐ చేసిన వారికి జూనియర్ లైన్‌మన్‌గా మార్చాలని, విధిలో మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులకు అనుమతి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిన అన్ని సంఘాల కింద ఉన్న ఆర్టిసన్ కార్మికులందరూ ఐక్యంగా దశల వారీ ఆందోళనలో భాగంగా ఈరోజు కొత్తగూడెం వలయ కార్యాలయం ముందు వంటా వార్పు చేపట్టారు.విద్యుత్ సంస్థలో 1600 మంది అన్‌మ్యాన్ కార్మికులు అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్నారు. వీరందరినీ ఆర్టిసన్‌లుగా గుర్తించాలని, పీస్ రేట్ కింద పనిచేస్తున్న బిల్ సేకరణ కార్మికులు, మీటర్ చదివే కార్మికులు, ఎస్‌పీఎం కార్మికులకు ప్రభుత్వ ఉత్తర్వు నంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.పై డిమాండ్లను యాజమాన్యం పరిష్కరించకపోతే ఏప్రిల్ 8వ తేదీ నుండి తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు వెళ్తామని జేఏసీ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కొలగాని రమేష్, కొత్తగూడెం పట్టణ కార్యదర్శి భూక్య రమేష్, 327 సంఘ నాయకులు రాజేష్, 114 సంఘ నాయకులు హేమంత్, టీజీయూఈఈయూ-సీఐటీయూ కొత్తగూడెం విభాగ కార్యదర్శి పులి గణేష్ బాబు, విద్యుత్ మహిళా ప్రతినిధి శివరంజని కార్మికులను ఉద్దేశించి మాట్లాడి సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్టిసన్ కార్మికులు, అన్‌మ్యాన్ కార్మికులు, పీస్ రేట్ కార్మికులు పాల్గొన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జేఏసీ ఛైర్మన్ కూనరాజు శ్రీనివాస్, జేఏసీ మహిళా నాయకురాలు రేఖా, గ్లోరీ పూర్ణిమ, కె. నీలవేణి, విజయలక్ష్మీ, టీవీఏఈ-జేఏసీ నాయకులు బి. మోతరామ్, రాంబాబు, జె. రాజేందర్, శరత్, కోటి, గాంధీ శ్రీనివాస్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణహితమే నా అభిమతం విశ్వామిత్ర చౌహాన్

మన మహతి న్యూస్ పాల్వంచ



పర్యావరణ పరిరక్షణ కొరకు తన వంతు బాధ్యతగా కృషి చేస్తూ వాక్ ఫర్ ట్రీస్ కాన్సెప్ట్ తో ప్రతిరోజు మొక్కలు నాటుతున్న విశ్వామిత్ర చౌహాన్ పర్యావరణహితమే తన అభిమతం అని అన్నారు తాను ప్రతిరోజు మొక్కలు నాటే కార్యక్రమానికి నేటితో 1400 రోజులు పూర్తి కావడంతో పాల్వంచ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి విద్యార్థులతో ప్రతి ఒక్కరూ సంవత్సరానికి కనీసం 10 మొక్కలు నాటాలని ప్రతిజ్ఞ చేయించారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలు మాట్లాడుతూ అడవులను నరకడం వల్ల ఉష్ణోగ్రత శాతం పెరిగిపోయి ఎండ తీవ్రత అధికంగా ఉన్నదని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ఊరు రా మొక్కలు నాటుతూ అవగాహన కలిగిస్తూ మొక్కలను నాటే బృహత్తరమైన కార్యక్రమాన్ని తీసుకొని చౌహాన్ ప్రతిరోజు మొక్కలు నాటడం అభినందనీయమని మొక్కలు నాటడం నీటిని వృథా చేయకుండా పొదుపుగా వాడుకోవడం వంటి పనులు మన మనుగడకు అత్యంత ఆవశ్యకం అని ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని.పర్యావరణ హితంగా జీవించడం అంటే మన కార్బన్ ఫుట్‌ప్రింట్‌ను తగ్గించుకుంటూ భవిష్యత్ తరాల కోసం సహజ వనరులను భద్రపరచడమే అని అలాంటి గొప్ప కార్యక్రమం చౌహాన్ చేస్తున్నారని కొనియాడారు అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి చౌహాన్ ను ఘనంగా సన్మానించారు

## ఘనంగా అక్కమహాదేవి జయంతి వేడుకలు.





**సంగారెడ్డి, ఏప్రిల్ 02,మన మహతి న్యూస్** :వీరశైవ సమాజం ఆధ్వర్యంలో అక్కమహాదేవి జయంతి వేడుకలు స్థానిక వీరభద్ర ఆలయం మరియు సదాశివపేట బసవ సేవ సదనంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా అక్కమహాదేవి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆమె సేవలను స్మరించుకున్నారు. అనంతరం భక్తి గీతాలు, వచనాల పారాయణం నిర్వహించి ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు.జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ అక్కమహాదేవి చూపిన భక్తి మార్గం, సమానత్వ భావన సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. స్త్రీ సాధికారతకు ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. సమాజంలో ఐక్యత, నైతిక విలువలు పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం సభ్యులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో వేడుకలను విజయవంతం చేశారు

## చేనేత కార్మికుల పొట్ట కొడుతున్న కాంగ్రెస్ సర్కార్



చేనేత రంగాన్ని ప్రోత్సహిస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేనేత కార్మికులు నేసిన దుస్తులను, దుప్పట్లను టెస్కో ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేసి విద్యా సంస్థలకు పంపిణీ చేసేదని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ, టెస్కోకు కాకుండా కేంద్రీకృత విధానం కింద టెండర్ల ద్వారా వచ్చిన ప్రైవేట్ సంస్థలకు ఇస్తామని తెలిపిందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆరోపించారు.కాంగ్రెస్ సర్కార్ నిర్ణయంతో ఎంతోమంది చేనేత కార్మికుల కుటుంబాలు దిక్కుతోచని స్థితిలోకి వెళ్లిపోయాయన్నారు. ఈ ప్రభుత్వం వస్తే బతుకులు బాగుపడతయి అని ఓట్లేసిన కర్మానికి ఉన్నది ఉన్నది అంటే ఉన్నది పోతది.. ఉంచుకున్నది పోతదని.. అది కూడా తీసేసే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్ సర్కార్ రాష్ట్ర ప్రభుత్వ సంస్థ టెస్కోకు ఆర్డర్లు రద్దు చేసి ప్రైవేట్ కంపెనీలకు అప్పగించడం వల్ల కేవలం బడా వ్యక్తులకే లాభం జరుగుతది తప్ప పేద చేనేత కార్మికులకు అన్యాయం జరుగుతదన్నారు.సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ చేనేత కుటుంబాల పొట్ట వెంటనే టెండర్ విధానాన్ని రద్దు చేసి, పాత పద్ధతిలోనే చేనేత కార్మికులు నేసిన బట్టలను, ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ నిర్ణయంపై పునరాలోచించాలని కోరారు.

## ఎస్సీ కోటాలో ఆ మతస్థుల వారికే పోటీపడే అవకాశం ఇవ్వాలి.. మద్రాసు హైకోర్టులో పిల్ దాఖలు



సిక్కు, బౌద్ధ మతంలో ఉన్న ఎస్సీలకు మాత్రం కేటగిరీ కోటా సీట్లు ఇవ్వాలని, ఇతర మతాల్లోని ఎస్సీలను తిరస్కరించాలని పిల్‌లో పేర్కొన్నారు. ఇరు మక్కల్ కచ్చి వ్యవస్థాపక అధ్యక్షుడు అర్జునన్ సంపత్ పిల్‌ను దాఖలు చేశారు.

**చెన్నై:** హిందువులు, బౌద్ధులు, సిక్కు మతసులకు మాత్రమే ఎస్సీ కోటా వర్తిస్తుందని ఇటీవల సుప్రీంకోర్టు ఓ తీర్పు సందర్భంగా క్లారిటీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇవాళ మద్రాసు హైకోర్టులో ఓ పిల్ దాఖలైంది. తమిళనాడులో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎస్సీ రిజర్వేషన్ స్థానాల్లో కేవలం ఆ మూడు మతస్థుల వారికే పోటీపడే ఛాన్సు ఇవ్వాలని పిల్‌లో కోరారు. తమిళనా డులో మొత్తం 44 ఎస్సీ రిజర్వ్ స్థానాలు ఉన్నాయి. అయితే అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న సమయంలో రిటర్నింగ్ ఆఫీసర్లు.. ఆ ఎస్సీ కోటా అభ్యర్థులు ఏ మతానికి చెందినవారో స్పష్టంగా తెలుసుకోవాలని పిల్‌లో కోరారు. ఈ నేపథ్యంలో తమిళనాడు ఎన్నికల అధికారికి ఆదేశాలు ఇవ్వాలని మద్రాసు హైకోర్టును పిల్‌లో కోరారు. కేవలం హిందు, సిక్కు, బౌద్ధ మతంలో ఉన్న ఎస్సీలకు మాత్రం కేటగిరీ కోటా సీట్లు ఇవ్వాలని, ఇతర మతాల్లోని ఎస్సీలను తిరస్కరించాలని పిల్‌లో పేర్కొన్నారు. ఇరు మక్కల్ కచ్చి వ్యవస్థాపక అధ్యక్షుడు అర్జునన్ సంపత్ పిల్‌ను దాఖలు చేశారు.

## ప్రైవేటు ఆస్పత్రి నిర్వాకం.. ఫోన్ ద్వారా డెలివరీ చేసిన డాక్టర్.. తల్లీ, శిశువు మృతి



**ఉత్తర ప్రదేశ్ :** వైద్యుల నిర్లక్ష్యానికి పరాకాష్ట ఈ ఘటన. డెలివరీ కోసం ఓ గర్భిణి ప్రైవేటు ఆస్పత్రికి వస్తే ఫోన్ ద్వారా సూచనలిచ్చి డెలివరీ చేసింది ఓ లేడీ డాక్టర్. ఈ ఘటనలో ఆ తల్లి సహా అప్పుడే పుట్టిన బిడ్డ కూడా మరణించింది. ఈ ఘటన ఉత్తర ప్రదేశ్, అయోధ్య జిల్లాలోని ఫైజాబాద్‌లో మంగళ వారం రాత్రి జరిగింది. ఈ ఘటనపై మృతురాలి భర్త పోలీసులకు ఫిర్యాదు చేశాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బేనిగంజ్‌కు చెందిన సురేష్ యాదవ్ భార్య సోని యాదవ్‌కు పురిటి నొప్పులు రావడంతో మంగళవారం ఫైజాబాద్‌లోని మా పరమేశ్వరి దేవి మెమోరియల్ ఆస్పత్రికి తీసుకొచ్చారు. అక్కడ ఆమెను అంజలి శ్రీవాస్తవ అనే లేడీ డాక్టర్ పరీక్షించింది. సోని యాదవ్ ఆరోగ్య స్థితి మామూలుగానే ఉందని చెప్పింది. ఆ తర్వాత సోనికి డెలివరీ చేసే సమయానికి ఆ డాక్టర్ అందుబాటులో లేదు. దీంతో ఆమె ఫోన్‌లోనే ఇతర వైద్య సిబ్బందికి సూచనలిచ్చి డెలివరీ చేయించింది. వారికి సరైన అనుభవం లేకపోవడం వల్ల, డెలివరీ సమయంలో తలెత్తిన సమస్యల కారణంగా ఆ మహిళ, అప్పుడే పుట్టిన బిడ్డ మరణించారు. డెలివరీ జరిగిన కొద్ది సేపటికి బిడ్డ శ్వాస తీసు కోవడం లేదని సురేష్ యాదవ్‌కు చెప్పారు. దీంతో సురేష్ యాదవ్ అప్పుడే పుట్టిన ఆ బిడ్డను తీసుకుని వేరే ఆస్పత్రికి వెళ్లి పరీక్షిం చగా, అప్పటికే శిశువు మరణించినట్లు చెప్పా రు. ఇక, ఆస్పత్రికి తిరిగొచ్చేసరికి అతడి భార్య సోని పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు తెలి పారు. దీంతో ఆమెను కూడా వేరే ఆస్పత్రికి చికిత్స కోసం తరలించగా, ఆమె కూడా మరణి ంచినట్లు డాక్టర్లు తెలిపారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే బాలింత, నవజాత శిశువు మరణి

## భారత మిత్రులకు ఆందోళన అక్కర్లేదు.. హామీ ఇచ్చిన ఇరాన్



**అమెరికా:** ఇజ్రాయెల్, అమెరికా నెలకొన్న యుద్ధం నేపథ్యంలో కీలకమైన హార్ముజ్ జలసంధి నౌకల రాకపోకలపై గత కొన్నాళ్లుగా ఇరాన్ ఆంక్షలు విధించింది. ఈ నేపథ్యంలో భారత్‌కు కీలక హామీ ఇచ్చింది. 'భారత మిత్రులకు ఎలాంటి ఆందోళన అవసరం లేదు. వారు సురక్షితంగా ఉన్నారు' అని భారత్‌లోని ఇరాన్ రాయబార కార్యాలయం 'ఎక్స్' వేదికగా ఒక ప్రకటన చేసింది. ఈ భరోసాతో భారత్ కాస్త ఊపిరి పీల్చుకుంది. ప్రపంచంలోని 20 శాతం ఇంధన రవాణా జరిగే హార్ముజ్ జలసంధి ఇరాన్ నియంత్రణలో ఉంది. ఫిబ్రవరి 28న ఇజ్రా యెల్, అమెరికాతో వివాదం మొదలైనప్పటి నుంచి ఇరాన్ ఈ మార్గంలో రాకపో కలను దాదాపు నిలిపివేసింది. అయితే భారత్, చైనా, రష్యా, ఇరాక్, పాకిస్థాన్ వంటి స్నేహ పూర్వక దేశాల నౌకలను మాత్రమే అనుమ తిస్తున్నట్లు ఇరాన్ స్పష్టంచేసింది. ఈ దిగ్బం ధనంవల్ల భారత్ సహా పలుదేశాలకు ఇంధన సరఫ రాలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇప్పటికే 8 భారత నౌకలు హార్ముజ్ జలసంధిని సురక్షితంగా దాటాయి. వీటిలో దీజె 5=, దీజె జూవీ అనే రెండు ఎల్‌పీజీ క్యారియర్లు ఉన్నాయి. వీటి ద్వారా సుమారు 94 వేల టన్నుల ఎల్‌పీజీ భారత్‌కు చేరింది. అయితే భారత్‌కు రావాల్సిన ఎల్‌పీజీ, ముడిచమురు, ఎల్‌ఎన్‌జీతో కూడిన మరో 19 నౌకలు ఇంకా అక్కడే చిక్కుకుపోయాయని అధికారులు తెలిపారు. ఇటీవల జరిగిన మంత్రిత్వ శాఖల సమావేశంలో షిప్పింగ్ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ కుమార్ సిన్హా ఈ వివరాలు వెల్లడించారు. చిక్కుకున్న నౌకల్లో భారత్‌కు చెందినవి 9 ఉండగా.. విదేశీ జెండాలతో భారత్‌కు వస్తున్నవి 10 ఉన్నాయని ఆయన వివరించారు. ఈ సంక్షోభం కారణంగా మొత్తం 500 నిలిచిపోయినట్లు సమాచారం.

## బెంగాల్‌లో 14 మంది బంగ్లాదేశీ పౌరులు అరెస్ట్.. నకిలీ ఆధార్ కార్డులు స్వాధీనం




**కోల్‌కతా:** రైలులో ప్రయాణిస్తున్న బంగ్లాదేశ్ పౌరులను రైల్వే పోలీసులు గుర్తించారు. మహిళలు, పిల్లలతో సహా 14 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న ఆధార్ కార్డులు నకిలీ అని నిర్ధారించారు. పశ్చిమ బెంగాల్‌లోని జలపాయ్‌గురి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఢిల్లీ వెళ్తున్న నార్త్‌ఈస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలులో కొందరు అనుమానిత వ్యక్తులు ప్రయాణిస్తున్నట్లు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్)కు సమాచారం అందింది. దీంతో జలపాయ్‌గురి రోడ్డు స్టేషన్‌లో ఆ రైలును రైల్వే పోలీసులు తనిఖీ చేశారు.కాగా, అనుమానిత వ్యక్తులుగా కనిపించిన 14 మందిని రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఐదుగురు పురుషులు, ఐదుగురు మహిళలు, నలుగురు పిల్లలు ఉన్నారు. వారిని బంగ్లాదేశ్ పౌరులుగా గుర్తించారు.మరోవైపు వారి వద్ద ఉన్న ఆధార్ కార్డులు నకిలీ అని రైల్వే పోలీసులు నిర్ధారించారు. దీంతో నకిలీ ఆధార్ కార్డులతో పాటు వారి వద్ద ఉన్న మలేషియా కరెన్సీ, మొబైల్ ఫోన్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. పని కోసం జమ్ము కశ్మీర్ వెళ్తున్నట్లు వారు చెప్పారని రైల్వే పోలీస్ అధికారి తెలిపారు. వారి గురించి పూర్తి వివరాలు సేకరిస్తున్నట్లు వెల్లడించారు.

## తిరుచ్చిలో టీవీకే చీఫ్ విజయ్ నామినేషన్.. రెండు నియోజకవర్గాల నుంచి బరిలోకి



**తమిళనాడు :** తమిళగ వెట్రి కళగం పార్టీ అధినేత, ప్రముఖ నటుడు విజయ్ తన ఎన్నికల ప్రచారం దూ కుడు పెంచారు. గురువారం ఆయన తిరుచ్చి తూర్పు నియోజకవర్గంలో నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా భారీగా తరలివచ్చిన అభిమానులతో అక్కడ తీవ్ర కోలాహలం, కొంత గందరగోళం నెలకొన్నది. ఇదిలావుంటే విజయ్ నామినేషన్ వేయడానికి వెళ్తున్న ఒక ఘటన చోటుచేసుకుంది. విజయ్ కాన్వాయ్ వెంట వందలాది మంది అభిమానులు పోలీసుల నియంత్రణను సైతం లెక్కచేయకుండా పరుగులు తీశారు. ఈ సందర్భంగా కాన్వాయ్ పక్కన పరిగెడుతున్న ఓ మహిళ అదుపుతప్పి కిందపడిపోయారు. ఇది గమనించిన విజయ్ వెంటనే తన వాహనాన్ని ఆపి, కిందకు దిగి, గాయపడిన మహిళను వ్యక్తిగతంగా పరామర్శించారు. ఆమె క్షేమంగా ఉన్నారని నిర్ధారించుకున్న తర్వాత తన పర్యటనను కొనసాగించారు. ఈ సంఘటనతో అక్కడ కాసేపు ఉద్విగ్న వాతావరణం ఏర్పడింది. అనంతరం తిరుచ్చి తూర్పు నియోజకవర్గ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి ముత్తు మురుగేశ పాండియన్‌కు విజయ్ తన నామినేషన్ పత్రాలను సమర్పించారు.


కాగా ఈ ఎన్నికల్లో విజయ్ రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తున్నారు. ఇప్పటికే ఆయన పెరంబలూరులో నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ తర్వాత విజయ్ దివంగత నేత ఎంజీ రామచంద్రన్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ.. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల వైఫల్యాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కొన్ని ప్రాంతాల్లో ఎల్పీజీ సిలిండర్ల కొరత ఉందని, అన్ని కుటుం బాలకు సరఫరా సరిగా అందుతోందా అని అడి గారు. ఇతర విషయాల కోసం ఢిల్లీ వెళ్లే ముఖ్య మంత్రి ఎంకే స్టాలిన్, సిలిండర్ల సమస్యను పరిష్కరించడానికి ఎందుకు వెళ్లలేదని విజయ్ ప్రశ్నిచారు. విలాత్తికులంలో పాఠశాల బాలిక హత్య ఘటనను ప్రస్తావిస్తూ.. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని ఆరోపించారు. ప్రజలు తమ భద్రతపై భయంతో బతుకుతున్నారని, రాష్ట్రంలో రాజకీయ మార్పు అత్యవసరమని అన్నారు. అధికారంలో ఉన్న 'దుష్ట శక్తులను' ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రెండు నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్న విజయ్.. గత ప్రభుత్వాలపై పుట్టించారు.

## రాఘవ్ చద్దాకు షాకిచ్చిన ఆమ్ ఆద్మీ పార్టీ



**న్యూఢిల్లీ:** ఆమ్ ఆద్మీ పార్టీ తమ స్వంత ఎంపీ రాఘవ్ చద్దా షాకిచ్చింది. రాజ్యసభ డిప్యూటీ నేత హోదా నుంచి అతన్ని తప్పించింది. అతని స్థానంలో పంజాబ్ ఎంపీ అశోక్ మిట్టల్‌ను భర్తీ చేసింది. లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీలో అశోక్ మిట్ల్ ఛాన్సలర్‌గా ఉన్నారు. ప్రస్తుతం రాజ్యసభలో ఎంపీ సంజయ్ సింగ్ ఆ పార్టీ నేతగా కొనసాగుతున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీకి రాజ్యసభలో మొత్తం 10 మంది సభ్యులు ఉన్నారు. పంజాబ్ నుంచి ఏడుగురు, ఢిల్లీ నుంచి ముగ్గురు ఉన్నారు. రాజ్యసభలో బీజేపీ, కాంగ్రెస్, టీఎంసీ తర్వాత నాలుగవ అతిపెద్ద పార్టీగా ఆప్ నిలిచింది. అయితే రాఘవ్ చద్దాను డిప్యూటీ నేత స్థానం నుంచి తొలగించడం చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే ఓ సమయంలో ఆప్‌లో అతను కీలక నేతగా వ్యవహరించారు. కేజ్రీవాల్‌తో అత్యంత సన్నిహితంగా ఆయన ఉండేవారు. ఆప్ పుట్టిన నాటి నుంచి 37 ఏళ్ల చద్దా ఆ పార్టీతోనే ఉన్నారు. ఢిల్లీ మాడర్న్ స్కూల్ అల్యూమినిలో ఉన్న ఆయన.. ఛార్టర్డ్ అకౌంటెంట్ కూడా. అవినీతి ఉద్యమం చేపడుతున్న రోజుల్లో కేజ్రీవాల్‌కు చద్దా పరిచయమయ్యారు. 23 ఏళ్ల వయసులో ఆప్‌లో రాఘవ్ చద్దా కీలక పాత్ర పోషించారు. ఢిల్లీ లోక్‌పాల్ బిల్లు ఏర్పాటులో ముఖ్య భూమిక నిర్వర్తించారు. ఆమ్ ఆద్మీ జాతీయ ప్రతినిధి చద్దా ఫేమస్ అయ్యారు. అనేక టీవీ చర్చల్లో పాల్గొన్నారు. 26 ఏళ్ల వయసులోనే ఆ పార్టీ జాతీయ కోశాధికారిగా అతన్ని నియమించారు. 2020 ఢిల్లీ ఎన్నికల్లో రాజిందర్‌నగర్ నుంచి ఎన్నియ్యారు. ఢిల్లీ జల సంఘంలో వైస్ చైర్మెన్‌గా చేరారు. 2022లో రాజ్యసభకు ఎంపిక చేశారు. అయితే రాఘవ్ చద్దాను ఎందుకు డిమోట్ చేశారన్న దానిపై ఆమ్ ఆద్మీ నేతలు కారణం వెల్లడించలేదు. ఇటీవల అనేక పార్టీ కార్యక్రమాలకు రాఘవ్ దూరంగా ఉన్నారు. కేజ్రీవాల్, మనీష్ సిసోడియాలకు క్లీన్ చిట్ ఇచ్చిన అంశంపై కూడా ఆయన స్పందించలేదు.

## మద్యం ఇవ్వలేదని.. వధూవరులపై పెళ్లి అతిథుల దాడి




**భోపాల్:** మద్యం సమకూర్చకపోవడంపై కొందరు పెళ్లి అతిథులు ఆగ్రహించారు. ఈ విషయంపై గొడవకు దిగారు. ఈ నేపథ్యంలో వధూవరులు, వారి కుటుంబ సభ్యులను కొటారు. ఈ దాడిలో పెళ్లికొడుకు, పెళ్లి కుమార్తెతో సహా పలువురు గాయపడ్డారు. మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మార్చి 31న మంగళవారం రాత్రి పటాయ్ గ్రామానికి చెందిన మహేష్ జాతవ్ పెళ్లి జరిగింది. వధువు, ఆమె కుటుంబం అతడి ఇంటికి చేరగా కొన్ని పెళ్లి తంతులు పూర్తయ్యాయి. కాగా, పెళ్లి వేడుకకు హాజరైన కొందరు పొరుగువారు తమకు మద్యం ఏర్పాటు చేయకపోవడంపై వరుడు మహేష్‌తో వాగ్వాదానికి దిగారు. మద్యం సమకూర్చాలని లేదా దాని కోసం డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వరుడు మహేష్ నిరాకరించడంతో అతడితో గొడవపడ్డారు. మరోవైపు ఈ వివాదం ఇరువర్గాల మధ్య ఘర్షణకు దారి తీసింది. ఈ నేపథ్యంలో వరుడు మహేష్, వధువుతో పాటు ఇరువురి కుటుంబ సభ్యులను ఆ వ్యక్తులు కొట్టారు. గాయపడిన కొందరిని ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై ఫిర్యాదు అందినట్లు పోలీస్ అధికారి తెలిపారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## ప్రొఫెసర్‌తో సంబంధం అంటగడుతూ తోటి స్టూడెంట్స్ వేధింపులు.. వైద్య విద్యార్థిని ఆత్మహత్య



**కర్ణాటక:** కర్ణాటకలోని మల్లాడిహల్లిలో దారుణం జరిగింది. తనకు పాఠాలు చెప్పే ప్రొఫెసర్‌తో సంబంధం ఉందని తోటి విద్యార్థులు అవమానించడంతో వైద్య విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటక, మల్లాడిహల్లిలోని రాఘవేంద్ర ఆయుర్వేద కళాశాలలో నిఖిత (22) అనే విద్యార్థిని బీఏఎంఎస్ ఫైనల్ ఇయర్ చదువుతోంది. అదే కళాశాలలో పనిచేస్తున్న డా.రాజు అనే ప్రొఫెసర్‌తో నిఖితకు మంచి సన్నిహిత సంబంధం ఉండేది.అయితే, దీన్ని తప్పుగా అర్థం చేసుకున్న ఆమె క్లాస్‌మేట్స్ ఇద్దరి మధ్యా ఎఫైర్ ఉందని భావించారు. దీనిపై కళాశాలలో చాలా ప్రచారం జరిగింది. అలాగే, తోటి విద్యార్థులు కూడా ఈ అంశంపై వేధించే వారు. ఇద్దరి మధ్యా సంబంధంపై రకరకాలుగా మాట్లాడేవారు. చివరకు వారి వేధింపులు భరించలేక నిఖిత తన స్వగ్రామంలోని ఇంట్లో ఆత్మహత్యకు పాల్పడింది. ఒక సూసైడ్ లేఖ కూడా రాసింది. ఈ ఘటనపై యువతి తండ్రి ఉమా శంకర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తోటి విద్యార్థుల వేధింపుల వల్లే తన కూతురు ఆత్మహత్య చేసుకుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. వారు నిఖితను మానసికంగా వేధిస్తూ, అవమానాలకు గురి చేశారని కంప్లైంట్ చేశారు. తరచూ వేధించడం వల్లే ఆత్మహత్యకు పాల్పడిందని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. తనను ఇతరులు వేధిస్తున్న అంశంపై ఆమె తల్లిదండులకు కూడా చెప్పింది. వారు ఏదో కౌన్సెలింగ్ ఇచ్చి పంపించేవారు. అలాగే, చదువుపై దృష్టి పెట్టాలని కోరేవారు. చివరకు ఒత్తిడి భరించలేక నిఖిత ఆత్మహత్యకు పాల్పడింది.

## ఇండియాపై పాకిస్తాన్ ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే.. రాజ్‌నాథ్ సింగ్ వార్నింగ్



**కేరళ:** భారత్‌పై నిరంతరం కుట్రలకు తెరతీసే పాకిస్తాన్‌కు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటు వార్నింగ్ ఇచ్చారు. ఇరాన్ యుద్ధం నేపథ్యంలో పాకిస్తాన్ ఏదైనా దుస్సాహసానికి పాల్పడితే ఇండియా కఠినంగా స్పందిస్తుందని హెచ్చరించారు. ప్రస్తుత సంక్షోభ పరిస్థితుల్ని ఆసరాగా చేసుకుని, ఇండయాపై పాకిస్తాన్ ఎలాంటి కుట్రలకు తెరతీసినా.. భారత్ నిర్ణయాత్మక చర్యలకు దిగుతుందన్నారు. కేరళలో గురువారం జరిగిన సైనిక్ సమ్మాన్ సమ్మేళన్ కార్యక్రమంలో రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాకిస్తాన్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా పూర్తి కాలేదన్నారు. యూరి దాడి తర్వాత సర్జికల్ స్ట్రైక్, పుల్వామా దాడి తర్వాత వైమానిక దాడులు, పహల్గాం దాడి తర్వాత ఆపరేషన్ సిందూర్.. ఇలా పాక్ దాడిచేసిన ప్రతిసారి గట్టి సమాధానం ఇచ్చాం అని రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించారు. పహల్గాం దాడి జరిగి దాదాపు ఏడాది కావస్తోంది. గత ఏడాది ఏప్రిల్ 22న పహల్గాంలో ఉగ్రదాడి జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు మరణించారు. అయితే, రాజ్‌నాథ్ సింగ్ తాజాగా పాకిస్తాన్‌పై చేసిన ఆరోపణలు ఆసక్తి కలిగిస్తున్నాయి.

పాకిస్తాన్ ఏదైనా కుట్రకు పాల్పడబోతుందని సమాచారం ఉందా అనే సందేహాలు మొదలయ్యాయి. పాక్ ఎలాంటి ప్రయత్నం చేస్తోందనేదానిపై రాజ్‌నాథ్ సింగ్ క్లారిటీ ఇవ్వలేదు. ఇటీవల ఇండియాపై పాకిస్తాన్ కూడా సంచలన ఆరోపణలు చేసింది. ఢిల్లీలో పట్టుబడిన పాకిస్తానీయులను అడ్డుపెట్టుకుని పాకిస్తాన్‌పై ఇండియా ఏదో ఆపరేషన్ ప్లాన్ చేస్తున్నట్లుందని

అక్కడి మీడియా ఆరోపిం చింది. అయితే, ఈ ఆరోపణలకు ఎలాంటి

ఆధారాల్ని పాక్ చూపలేకపోయింది.

## ఢిల్లీ కోర్టు జడ్జి నోట 29 అక్షరాల మాట.. అర్థం కోసం ఇంటర్నెట్‌లో జోరుగా సెర్చింగ్



**ఢిల్లీ :** ఢిల్లీ కోర్టు జడ్జి గురువారం ఓ కేసు తీర్పులో ఏకంగా 29 అక్షరాల పొడవైన పదాన్ని ఉపయోగించారు. ఈ పదం అర్థం ఏమిటా అని నెటిజన్లు ఇంటర్నెట్ జోరుగా వెతుకు తున్నారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతా రామన్ పై దాఖలైన పరువునష్టం కేసు విచారణ సందర్భంగా ఢిల్లీ కోర్టు న్యాయమూర్తి ఉపయోగించిన ఆ ఇంగ్లిష్ పదం ఇప్పుడు తెగ ట్రెండ్ అవుతోంది. ఆ పదమే ఈ పదాన్ని చూసి ఆశ్చర్యపోయిన నెటిజన్‌లు దాని అర్థమేంటీ..ఎలా పలకాలి.. ఎక్కడ ఉపయోగిస్తారని నెట్టింట వెతుకుతున్నారు. ఇంతకీ ఆ పదం ఏంటి..? దాని అర్థం ఏంటి..అనే వివరాలు ఇపు ్పడు తెలుసుకుందాం..నిర్మలా సీతారావన్‌పై ఆమ్‌ఆద్మీ పార్టీ నేత సోమనాథ్ భారతి భార్య లిపికా మిశ్రా గతంలో పరువునష్టం దావా వేశారు. 2024 ఎన్నికల సమయంలో ఓ మీడియా సమావేశంలో నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. తనపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. తమ వైవాహిక విభేదాలను ప్రస్తావిస్తూ పరువుకు భంగం కలిగేలా మాట్లాడారని దావాలో పేర్కొన్నారు. అయితే ఈ పిటిషన్‌ను ఢిల్లీ కోర్టు కొట్టేసింది. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ.. 'ఫ్లాక్సినాసినిహిలపిలఫికేషన్ అనే పదాన్ని ప్రయోగించారు. లిపికా మిశ్రా ఆరోపణల్లో నిజం లేదని, ఈ పిటిషన్‌కు ఎలాంటి అర్హత లేదని జడ్జి అన్నారు.కాగా ఈ అనే పదాన్ని ఏదైనా ఒక విషయాన్ని నిరుపయోగమైనదిగా పరిగణించే సమయంలో ఉపయోగిస్తారు. అంటే ఆ విషయం అంతగా విలువలేనిదని, పనికిరానిదని అర్థం. లాటిన్ మూలాల నుంచి ఈ పదం వచ్చింది. అనే నాలుగు పదాలను కలిపి దీన్ని రూపొందించారు. వీటన్నింటి అర్థం 'విలువ లేదు' అని..! అయితే చూడటానికి చాలా పొడవుగా..ఉపయోగించడం లేదు.

Printed, Published & Owned by Boda prakash s/o krishna h.no 3-2 satyanarayana puram Edulapuram khammam rural Telanagana 507003 , Printed at Maddineni Nageshwara Rao , H.NO 1-17-18 , Svn Colony, Edulapuram, khammam rural Telanagana 507003, EDITOR : Boda prakash PH : 9000005078 & 9133935333 , RNI. NO TGTEL/26/A0372. EMAIL: manamahati@gmail.com